జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 24 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10



# కలకలం రేపిన నెమలి మాంసం విక్రయం...?



మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామం ఎరుకలవాడలో ఆదివారం నెమలి మాంసం విక్రయిస్తు న్నారంటూ కలకలం చెలరేగింది. వాడ లోని నరసింహ అనే వ్యక్తి నెమలి మాంసం విక్రయిస్తున్నాడంటూ అదే వాడకు చెందిన గుర్తుతెలియని వ్యక్తి ఓ పోలీస్ ఉన్నతాధికారికి సమాచారం అందచడంతో ఆయన ఆదేశాలతో వేములపల్లి పోలీసులు అక్కడికి చేరుకుని వన్యప్రాణి మృత కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఆటవిశాఖ వివరాలు 3లో..



## వ్యవసాయ పరికారలు..

# అందేదెప్పుడో..!

- ఆరేళ్లుగా నిలిచిపోయిన యంత్ర పరికరాలు పంపిణీ
- రైతులకు తప్పని అదనపు భారం
- ఈ బడ్జెట్లో వ్యవసాయానికి నిధులు కేటాయింపు
- ఆసబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించాలి..

వివరాలు 3లో..



నిడమనూరు, మార్చి 23(ప్రజాజ్యోతి): పెట్రోలు, డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో వ్యవసాయ యంత్రాలకు అద్దెలు కూడా పెరిగిపోయాయి. దీంతో రైతులు చాలా అవ స్థలు పడుతున్నారు. పంటపై పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన పనిముట్లను సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తూ ఉండేది .కానీ 2018 నుంచి సబ్సిడీ పరికరాలను పంపిణీ చేయడంలేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాక ఇవ్వడం లేదా ..లేక అధికారుల నిర్లక్ష్యమా అనే విషయం అర్థంకాక రైతులు అయోమయంలో ఉన్నారు. రైతులకు అవ సరమైన వ్యవసాయ పనిముట్లు 33 శాతం సబ్సిడీలో ప్రభుత్వం నుంచి పొంది సద్వినియోగం చేసుకునేవారు. కానీ 2018 నుంచి వ్యవసాయ శాఖ నుంచి వాటిని నిలిపివేశారు.

**-అందాల్సిన సామగ్రి..**

పంటలకు క్రిమి సంహారక మందుల పిచికారీ చేసేందుకు పంపులను పంపిణీ చేశారు.కాని ట్రాక్టర్లు ఉపయోగించే నాగళ్లు, డిస్కు,రోటోవేటర్లు,గొర్రులు, నాటు వేసే యంత్రాలు, వరి పంట నూర్పిడి యాంత్రాలు, డ్రమ్ సీడర్లు, ఇతర ఆధునిక యంత్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

**-ఆరేళ్ల నుంచి సబ్సిడీ పనిముట్లు అందించేందుకు నిధులు**

మంజూరు కావడం లేదు. గతంలో ప్రతి ఏటా 100 నుంచి 150 వరకు సబ్సిడీ పనిముట్లను తీసుకొని సద్వినియోగం చేసుకునే



వివరాలు 6లో..

## పట్టణ అభివృద్ధికి ఆస్తిపన్ను కీలకం

- నిధులు వెనక్కి పోతాయి... దయచేసి అర్థం చేసుకోండి
- గడువులోగా పన్ను చెల్లించి మెరుగైన సౌకర్యాలు పొందండి
- నూరు శాతం వసూళ్ల కోసం సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి
- మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

## ముస్లిం మైనార్టీల వెంటే కాంగ్రెస్ ప్రభుత్వం

- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి శాయశక్తుల కృషి చేస్తా
- ఉత్తం ఆప్ కా భాయ్ హై
- హుజూర్నగర్ లో షాదీ ఖానా
, కోదాడలో ఈద్గా అభివృద్ధికి కృషి చేసా
- ఎమ్మెల్యేగా ,ఎంపీగా, మంత్రిగా గత 20 ఏళ్లుగా మీతోడుగా ఉన్నా.. మీ తోనే ఉంటా
- ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్



వివరాలు 7లో..

## ఆలేరులో జిల్లా యువజన క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

**గెలుపొందిన జట్టుతో పూల నాగయ్య, మంద సోమరాజు**



**ఆలేరు, మార్చి 23(ప్రజాజ్యోతి):**ఆలేరు పట్టణంలోని జే ఎం జె హైస్కూల్లో జిల్లా యువజన క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. నెహ్రూ కేంద్రం భువనగిరి సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు మంద సోమరాజు క్రీడలను ప్రారంభించి క్రీడాకారులకు ప్రోత్సాహం అందించారు.ఈ క్రీడా పోటీల్లో 18 గ్రామాల నుండి వాలీబాల్, కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి షారాజిపేట జట్టు గెలుచుకోగా, ద్వితీయ బహుమతి ఫ్రెండ్స్ క్లబ్ జట్టుకు దక్కింది. జూనియర్ కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి జే ఎన్ జే హై స్కూల్ కు, ద్వితీయ బహుమతి సెంట్ భువనగిరికి చెందిన ఎలిజబెత్ స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు.సోమవారం రెండోరోజు చెస్, క్యారమ్ తదితర ఇండోర్ గేమ్స్ పోటీలు ఫ్రెండ్స్ క్లబ్, ఆలేరులో నిర్వహించనున్నారు. గెలుపొందిన విజేతలకు సాయంత్రం బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## హత్య చేయడం దుర్మార్గం


**చక్రయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**



**తుంగతుర్తి, మార్చి 23,(ప్రజా జ్యోతి):**హత్య రాజకీయాలు దుర్మార్గమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో రాజకీయ కక్షలతో హత్యకు గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేంచు చక్రయ్య కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రూ.30000 వేలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించి పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ధరిపల్లి వీరన్న, అనంతుల శ్రీనివాస్, కనకటిపల్ల వెంకన్న, ఆగా రెడ్డి, మాతంగి వెంకన్న, మల్లేష్, నరేష్, రాజు, మహేష్, మల్లయ్య, శ్రీశైలం, రాము, శ్రీధర్, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న వ్యవసాయ సామాజిక కార్యకర్త గోపయ్య ....



**నడిగూడెం, మార్చి 23 ,ప్రజా జ్యోతి:**నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త, వ్యవసాయ జర్నలిస్ట్ మొలుగూరి గోపయ్య గత కొద్ది రోజులుగా స్వచ్ఛందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య కార్యక్రమాన్ని గుర్తించి ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గుండెప్పాడు ఎన్ ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉగాది పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రావేత్త డాక్టర్ జలపతి రావు, సంస్థ ప్రతినిధి సిరికొండ తిరుపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గోపయ్య మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

# నాంపల్లి మండల నూతన యాదవ్ కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా అబ్బనబోయిన ఏడుకొండలు యాదవ్ ఎన్నిక**



**నాంపల్లి,మార్చి,23(ప్రజాజ్యోతి):**అఖిల భారత యాదవ్ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచర్ల ఏడుకొండల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి మండల నూతన యాదవ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర నాయకులు సోమనబోయిన సుధాకర్ యాదవ్ సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా అబ్బనబోయిన ఏడుకొండల్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా సుదనబోయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా,పచ్చిపాల రామానుజన్ యాదవ్, నాంపల్లి టౌన్ అధ్యక్షుడిగా దొటి పరమేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గా గొడ్డేటి పాండు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యతను చాటుతూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలలో యాదవులను గెలిపించుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, శీను యాదవ్, కుందారపూ వెంకట్ యాదవ్, కుందారపూ సాయి యాదవ్ నర్సింహ యాదవ్, నేతల ఆంజనేయులు యాదవ్, పంగ రామ్మోహన్ యాదవ్, బట్టు జగన్ యాదవ్, నేతల కొండల్ యాదవ్, బెల్లి సత్తయ్య యాదవ్, జక్కుల రాజు యాదవ్, బొమ్మ సత్యనారాయణ యాదవ్, కడారి వెంకటేష్ యాదవ్, మద్ది వెంకట యాదవ్, జక్కుల సత్యనారాయణ యాదవ్, గుడిమెట్ల సత్యం యాదవ్, జక్కుల జగతి యాదవ్, గుండాల అంజయ్య యాదవ్, దోటి నర్సింగ్ యాదవ్, కనుకటీ నాగరాజు యాదవ్, గుండబోయిన శీను యాదవ్,గడ్డి కొండయ్య యాదవ్, ఈరటీ వెంకన్న యాదవ్, లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనకై పోరాడుదాం: పి వై ఎల్, పి డి ఎస్ యు

**- రాజ్ గురు భగత్ సింగ్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న నాయకులు**




**ఆలేరు, మార్చి 23(ప్రజాజ్యోతి):** భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసాధారణ ధైర్యంతో పోరాడిన విప్లవ యువకిశోరులు షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) మరియు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోనిన్యూ డెమోక్రసీ కార్యాలయం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారుజొడు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్ పాల్గొని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. వారు మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై నిర్భయంగా పోరాడారు. నేటి యువత కూడా వారి స్ఫూర్తిని అనుసరించి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలి అని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదం, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు, చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు చికిలం కుమారస్వామి, ఆకుల కృష్ణ, కల్లెపు నిశాంత్, తలారి వెంకటేష్, బర్మ బాబు, సముద్రాల సాయి, నాని తదితరులు పాల్గొన్నారు

# బాల సాహిత్యానికి బూర్లే నాగేశ్వరరావు కృషి ప్రశంసనీయం

**- ఘనంగా రచయిత బూర్లే నాగేశ్వరరావు రచించిన అపరంజిత పిల్లల కథలు పుస్తకావిష్కరణ**

**- పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి కథల పుస్తకాలు పునాదులు**



**కోదాడ టౌన్,మార్చి 23 ( ప్రజా జ్యోతి):** పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి కథల పుస్తకాలు పునాదులు వేస్తాయని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, సాహితీవేత్త విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ భరతారావు, మచ్చ వెంకట నరసయ్య లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో చందమామ కథ రచయిత బూర్లే నాగేశ్వరరావు రచించిన అపరంజిత పిల్లల కథల పుస్తకాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. బాల సాహిత్య అభివృద్ధికి బూర్లే నాగేశ్వరరావు చేస్తున్న కృషిని ప్రశంసించారు. నాగేశ్వరరావు చందమామ కథలు పిల్లల్లో నైతిక విలువల పెంపుకు దోహదపడతాయన్నారు పిల్లలు కథల పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. కోదాడ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, కోశాధికారి సేకు శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు కూతురు శ్రీదేవి అల్లుడు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద,శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి

**-డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్**




**మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ):**మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి అని , యువత ప్రపంచాన్ని అధ్యయనం చేయాలి లేకపోతే పిడివాదం వైపుకు వెళ్తారని అన్నారు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ లు. స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ, వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉత్సవంలో భగత్ సింగ్ బృందం బ్రిటిష్ వారితో పోరాటం చేస్తూనే మతోన్మాదం మీద పోరాటం చేశారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. మతోన్మాద శక్తులను ఈ దేశం నుంచి తరిమికొట్టి లౌకిక శక్తుల్నిరాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. నేటి యువత బాగా అధ్యయనం చేయడం ద్వారానే సమాజాన్ని మార్చే అవకాశం ఉందని, లేదంటే ఈ పిడివాదం వైపు కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి భావజాలాలు నేటి యువతను చాందస భావాల వైపు తీసుకెళు తున్నాయన్నారు. శాస్త్రీయ దృక్పథంతో శాస్త్రీయ భవాలతో యువత ముందుకు రావాలని సైన్స్ ని విశ్వాసంలో తీసుకోవాల న్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షకార్యదర్శులు వదుద్, పల్లా బిక్షం, ఐద్వా జిల్లా నాయకురాలు పాదురి గోవర్ధన, వీరన్న, రవన్న,నాగరాజు,శ్రీను,రవిమోహన్,రంగా,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాలు .. అందేదెప్పుడో?

**-ఆరేళ్లుగా నిలిచిపోయిన యంత్ర పరికరాలు పంపిణీ**
**-రైతులకు తప్పని అదనపు భారం**
**-ఈ బడ్జెట్లో వ్యవసాయానికి నిధులు కేటాయింపు**
**-ఆసబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించాలి..**





**నిడమనూరు, మార్చి 23(ప్రజాజ్యోతి):** పెట్రోలు, డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో వ్యవసాయ యంత్రాలకు అద్దెలు కూడా పెరిగిపోయాయి. దీంతో రైతులు చాలా అవ స్థలు పడుతున్నారు. పంటపై పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన పనిముట్లను సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తూ ఉండేది .కానీ 2018 నుంచి సబ్సిడీ పరికరాలను పంపిణీ చేయడంలేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాక ఇవ్వడం లేదా ..లేక అధికారుల నిర్లక్ష్యమా అనే విషయం అర్థంకాక రైతులు అయోమయంలో ఉన్నారు. రైతులకు అవ సరమైన వ్యవసాయ పనిముట్లు 33 శాతం సబ్సిడీలో ప్రభుత్వం నుంచి పొంది సద్వినియోగం చేసుకునేవారు. కానీ 2018 నుంచి వ్యవసాయ శాఖ నుంచి వాటిని నిలిపివేశారు.

**-అందాల్సిన సామగ్రి..**

పంటలకు క్రిమి సంహారక మందుల పిచికారీ చేసేందుకు పంపులను పంపిణీ చేశారు.కాని ట్రాక్టర్లు ఉపయోగించే నాగళ్లు, డిస్కు,రోటోవేటర్లు,గొర్రులు, నాటు వేసే యంత్రాలు, వరి పంట నూర్పిడి యాంత్రాలు, డ్రమ్ సీడర్లు, ఇతర ఆధునిక యంత్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

–ఆరేళ్ల నుంచి సబ్సిడీ పనిముట్లు అందించేందుకు నిధులు మంజూరు కావడం లేదు. గతంలో ప్రతి ఏటా 100 నుంచి 150 వరకు సబ్సిడీ పనిముట్లను తీసుకొని సద్వినియోగం చేసుకునే వారు. ఆరేళ్ల క్రితం మండలంలో 10 నుంచి 15వ రోటోవేటర్లను పంపిణీ చేశారు.కాని రైతులకు సరిపోయేంతగా లేకుండా పోయాయి. అప్పటి నుంచి నేటికి కూడా రైతులకు ట్రాక్టర్ లను ఉపయోగించే ఆధునిక పనిముట్లను పంపిణీ చేయడం లేదు.

**-రైతుల అవస్థలు:**

–కూలీల కొరతతో యంత్రాలతో సాగు పనులు చేయాల్సి రావడంతో సాగు ఖర్చు పెరిగింది. పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు.రైతులకు ఎంతో ఉపయోగకరమైన సబ్సిడీ పని ముట్లను అందించకపోవడంతో రైతులకు సాగు భారం తడిసి మోపెడవుతుంది.ప్రతిరోజూ వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ కార్యాలయం వద్దకు రావడం, సబ్సిడీ పనిముట్ల కోసం వాకబు చేస్తుండడం కనిపిస్తోంది.

**-ట్రాక్టర్లు ఇచ్చారు..పనిముట్లు మరిచారు...:**

ప్రభుత్వం 2018 నుంచి సబ్సిడీ పరికరాల పంపిణీని నిలివేసింది. మండలంలో ఆయా గ్రామాలకు చెందిన ఎనిమిది మంది రైతులకు 50 శాతం ట్రాక్టర్ లతో పాటు అవసరమున్న రైతులందరికీ వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై ఇస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పరికరాలు అందించాలి**

ప్రభుత్వం ఆరేళ్లుగా వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన పనిముట్లను అందించడం లేదు. దీంతో ప్రైవేట్ గా అధిక ధరలు పెట్టి, పనిముట్ల ను కొనుగోలు చేస్తున్నాం.గొర్రు,నాగళ్లు, రోటోవేట ర్, మొక్కజొన్న నూర్పిడి లాంటి పని ముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలి.

**కందుకూరి చిన్న కోటయ్య రైతు, సూరేపలి**

**బడ్జెట్లో నామ మాత్రంగా నిధులు మంజూరు**

ట్రాక్టర్లకు ఉపయోగించే పరికరాలపై ప్రభుత్వం సబ్సిడీ కోసం బడ్జెట్ లో నామ మాత్రంగా నిధులు విడుదల చేశారు.ఈ విషయం పై ప్రభుత్వం ఆదేశాల ప్రకారం వ్యవసాయ పనిముట్లు అందించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో 300 వరకు యంత్రాలు అవసరమున్న మాట వాస్తవమే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందించాము.

**నిడమనూరు మండల వ్యవసాయ అధికారి, మునికృష్ణ,**

# వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు మరిన్ని సేవలు

**- చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్....**



**నడిగూడెం, మార్చి 23 ,ప్రజా జ్యోతి:** కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో కృషి చేస్తున్నట్లు చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ఆదివారం నడిగూడెం మండలం కరివిరాలలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ సంతను శని, ఆదివారాలతో పాటు ప్రతి గురువారం మేకలు, గొర్రెల క్రయవిక్రయాలు ప్రారంభించినట్లు రైతులు ఉపయోగించుకోవాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న మండలాలలో మండలానికి ఒక రోజు చొప్పున పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పశువులకు పరీక్షలు చేయించి సంబంధిత డాక్టర్ లతో కావలసిన మందులు రైతులకు అందిస్తున్నామన్నారు. రైతులు,వ్యాపారస్తులు నేరుగా పశువుల క్రయ విక్రయాలు సంతలోనే చేపట్టి, సంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. సంతకు పూర్వం వస్తుందని సంత అభివృద్ధికి మా పాలకవర్గం ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ బాగా స్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్, డైరెక్టర్లు మల్లు వెంకట్ రెడ్డి, తమ్మనబోయిన వీరబాబు, చింతలకుంట్ల సూర్యం, పోలంపల్లి వెంకటేశ్వర్లు, గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్, మాజీ సర్పంచ్ లు గుర్రం నీలిమ గాంధీ, పాతకోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి, వెంకటరెడ్డి, పశు వైద్యాధికారులు అఖిల ప్రియ, రవి కుమార్. గోపాలమిత్ర రామకృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని నారాయణ గౌడ్ మృతి బాధాకరం :

**- ఏఎంసీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**



**నడిగూడెం, మార్చి 23 ,ప్రజా జ్యోతి:**గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసాని నారాయణ గౌడ్ మృతి చాలా బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కాసాని నారాయణ గౌడ్ మృతికి సంతాపం తెలుపుతూ వారి పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.వారి వెంట మాజీ ఎంపీటీసీలు గుండు శ్రీను, పందిరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక రామిరెడ్డి, కాసాని వెంకన్న, గుండు లింగరాజు, గుండు వెంకన్న, గుండు పాపయ్య, శ్రీను, శివకృష్ణ,వెంకటేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా యువత పోరాడాలి :కాసాని కిషోర్




**నడిగూడెం ,మార్చి 23 ,ప్రజా జ్యోతి:** దేశ వ్యాప్తంగా యువతీ,యువకులు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఆదివారం మండలంలోని బృందావనపురం గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ లని వారి ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేసినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. డివైఎఫ్ఐ నడిగూడెం మండలం అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య మాట్లాడుతూవిద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని ,వాటిని అధిగమించి సేవా కార్యక్రమాలు క్రీడా రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ శాఖ నాయకులు జమ్మి వేణు, నోసిన అంజి,వీరేందర్ ,త్రినేష్, రామయ్య ,మనోహర్, వేణు, వినయ్, ప్రవీణ్, నాగరాజు, కోరట్ల వినయ్, శివ రామ్, బొడ్డుసిద్దు, బాబు , శేఖర్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## కుందూరు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నల్లగొండ ఎంపీ కుందూరు



**నిడమనూరు,మార్చి 23(ప్రజాజ్యోతి):**నిడమనూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత నాలుగు మృతి చెందాడు .ఆయన మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కుందూరు లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎంపి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు యడవెల్లి వల్లభరెడ్డి,మేరెడ్డి వెంకట్ రాహుల్,ఉన్నంచిన్న వీరయ్య,మాజీ జెడ్పిటిసి రామేశ్వరిమట్టారెడ్డి,బొల్లంశ్రీనివాస్,ముంగిశివ మారయ్య,చాపల యాదగిరి రెడ్డి, కుందూరు దేవేందర్ రెడ్డి,ప్రభాకర్,తుకారాం, మంగినపల్లి వెంకటయ్య, మెరుగు మధు, చాపల వెంకట్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చెరక శ్రీను, మైసయ్య తదితరులు పాల్గొన్నారు

# సురాపానకం...
# తాటికల్లు సర్వరోగ నివారిణి...

**-తాటికల్లు కావాలా...ఊట్కూరు, వెంకటాపురం,దేవుని గోపాలపురం, వెళ్లాల్సిందే..**
**-తాటిచెట్ల ఆధారంతోనే పలువురికి జీవనోపాధి**
**-వేసవిలో జోరుగా తాటికల్లు విక్రయాలు**
**-తాటి ముంజలకు భలే డిమాండ్**



**నిడమనూరు, మార్చి 23(ప్రజాజ్యోతి):**తాటికల్లు అన్ని రోగాలకు సర్వరోగ నివారిణి..సురాపానకం ఇష్టంగా సేవిస్తున్న పల్లె,పట్టణ జనం..తాటి కల్లులో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు విటమిన్లు కలిగి ఆరోగ్యాన్ని మేలు చేస్తుందని వివిధ పరిశోధకులు చెబుతున్నారు. జీర్ణకోశ వ్యాధులు కిడ్నీలో రాళ్లు కరిగిపోతాయని, పోతాడు పండుతాడు కల్లు బాలింతలకు మంచిదని, ప్రజలు విశ్వసిస్తారు. చెట్టుపై నుంచి తీసే సహజ సిద్ధమైన కళ్ళు మంచిదని కొందరు డాక్టర్లు కూడా సూచించడం విశేషం. అప్పుడే తాటిచెట్టు నుంచి తీసిన కల్లులో ఉండే సూక్ష్మజీవి మనిషి శరీరంలో ఉన్న క్యాన్సర్ కారకాలకు నాశనం చేస్తుందని ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశీలనలో తేలిన విషయం తెలిసిందే..దీంతోపాటు టైఫాయిడ్ డయేరియాను వ్యాపింప చేసే సూక్ష్మజీవులను కూడా చంపేస్తుందని తెలపడం విశేషం..

**- తాటికల్లు కావాలా ఊట్కూరు ,వెంకటాపురం, దేవుని గోపాలపురం వెళ్లాల్సిందే..**
వేసవి కాలంలో ఊట్కూరు, వెంకటాపురం, మారుపాక గ్రామాలల్లో కల్లు గిరాకీ జోరుగా ఉంటుంది.నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వెంకటాపురం, మారుపాక, గుంటిపల్లి, ఊట్కూరు,ముప్పారం, గౌండ్లగూడెం, నందికొండ వారిగూడెంలతో పాటు మాడ్గులపల్లి మండలంలోని గోపాలపురం, దేవుని గోపాలపురం, కన్నెకల్,ధర్మాపురం, గారెకుంటపాలెం ,త్రిపురారం మండలం కొణతాలపల్లి,దుగేపల్లి, లక్ష్మీపురం, గ్రామాలతోపాటు పలుగూడెంల్లో కూడా తాటి చెట్లు అధికంగా దర్శనమిస్తాయి.అక్కడి ప్రజలకు తాటిచెట్లపైనే జీవనాధారం. ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ ,మాసాల్లో కల్లుతోపాటు తాటిముంజలతో జీవనం గడుపుతున్నారు. వేసవిలో చల్లదనంతోపాటు ఆరోగ్యానికి మంచి ఔషధంగా కల్లు, ముంజలు పని చేస్తాయని పలువురు పేర్కొంటున్నారు. వేసవిలో ఆయా గ్రామాలల్లో ఎక్కడా చూసినా తాటిచెట్ల కింద కల్లు ప్రియులు దర్శనమిస్తారు. చుట్టు పక్కల ప్రాంతాల వారు తాటికల్లుకు కేరాఫ్‌గా గుంటిపల్లి, ఊట్కూరు వెంకటాపురం,మారుపాక,గోపాలపురం, దేవుని గోపాలపురం,కల్లు అడ్డా అని పిలుస్తారు. నిడమనూరు మండల కేంద్రానికి 15 -20కిలో మీటర్ల దూరంలో ఉన్న వెంకటాపురం, మారుపాక , గుంటిపల్లి, ఊట్కూరు,గోపాలపురం, దేవుని గోపాలపురం, గారెకుంటపాలెం,గ్రామాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. ఫిబ్రవరి మాసంలో తాటికల్లు అధికంగా గీస్తారు. మార్చి, ఏప్రిల్ మాసాల్లో తాటికల్లుతో పాటు తాటిముంజలకు భలే గిరాకీ ఉంటుంది. తాటిముంజలను సేకరించి నగరానికి, ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తుంటారు. వ్యాపారస్థులు పెద్ద మొత్తంలో ముంజలను తీసుకువెళ్లి మార్కెట్‌లో విక్రయిస్తుంటారు. తాటిచెట్టు ఎక్కాలంటే మచ్చుకు కొందరే ఉంటారు. తాటిముంజలను తీయాలంటే వారికి కూలీ ఇస్తారు. కొంత మంది చిన్నపాటి గుడిసెలను ఏర్పాటు చేసుకొని అక్కడే ఉపాధి పొందుతున్నారు. వెంకటాపురం, గోపాలపురం, దేవుని గోపాలపురం గ్రామాలల్లో కొన్ని కుటుంబాలు తాటికల్లు అమ్మకంపైనే ఆధారపడి జీవిస్తున్నాయి.


**-తాటికల్లే జీవనాధారంగా కుటుంబాలు..**
నిడమానూరు మండలంలోని గుంటిపల్లి,ఊట్కూరు, నందికొండ వారిగూడెం, వెంకటాపురం గ్రామాలతో పాటు మాడ్గులపల్లి మండలం గోపాలపురం ,దేవుని గోపాలపురం, గారెకుంటపాలెం, కన్నెకల్, ధర్మాపురం గ్రామాల్లలోని కొన్ని కుటుంబాలకు తాటికల్లు అమ్మకమే జీవనాధారమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు చెట్ల కిందే కూర్చొని కల్లు విక్రయిస్తున్నారు. తాటి కల్లు సీజన్ వచ్చిందంటే వారికి పండుగే.

**-చెట్టు ఉన్న ప్రాంతంలో పండించని పంటలు..**
తాటి చెట్లు ఉన్న స్థలంలో మరేపంటలు పండించడానికి రాదని పలువురు తాటి చెట్ల పెంపకందారులు పేర్కొంటున్నారు. సంవత్సరానికి తాటికల్లు సీజన్‌లో మాత్రమే తీయడానికి వీలు ఉంటుంది. మిగతా సమయంలో పొలాలు బీడుగానే ఉంటాయని పేర్కొంటున్నారు.

**-గీత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించిన ప్రభుత్వం**
తాటిచెట్టు నుంచి ముంజలు తీసే సమయంలో కొంత మంది ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందపడి మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గీత కార్మికులకు లక్ష నుంచి 5లక్షల వరకు ప్రమాద బీమాను ఏర్పాటు చేసింది.

**-వివిధ ప్రాంతాలకు తాటిముంజల తరలింపు**
నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వెంకటాపురం, మారుపాక, ఊట్కూరు, నందికొండ వారిగూడెం, పలు గ్రామాలవాసులు తాటి ముంజలతో ఉపాధి పొందుతున్నారు. నిత్యం రూ.500 నుంచి రూ.2000 వరకు సంపాదిస్తున్నారు. ఉదయం 5 గంటలకే దూర ప్రాంతాలకు తీసుకెళ్లే వ్యాపారులు తాటి ముంజల విక్రయాలు చేస్తుంటారు. నల్లగొండ,హైదరాబాద్, మిర్యాలగూడ పలు ప్రాంతాలకు తాటి ముంజలను తీసుకెళ్తారు.

**-గుర్తింపు కార్డులు, లైసెన్సులు అందజేయాలి..**
గీత కార్మికులకు గుర్తింపు కార్డులు, లైసెన్సులు ఇవ్వాలి. లైసెన్సులు లేనికారణంగా ప్రమాద బీమా వచ్చే అవకాశం లేదని బీమా కంపెనీలు, అధికారులు తెలియజేస్తున్నారు. తాటిచెట్లపై నుంచి ఇప్పటికీ ఎందరో పడిన సంఘటనలు ఉన్నాయి.



**-మూడు పూటలు తాటి చెట్లు ఎక్కుతాం.. బెజవాడ ప్రశాంత్, గీత కార్మికుడు ,దేవుని గోపాలపురం**
ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు గీతాలు పెడతాము...కాని కల్లు ఇప్పడం మాత్రం ఉదయం, సాయంత్రం చల్లటి వాతావరణంలో తాటిచెట్టు ఎక్కి కల్లును తీసి ఇస్తాం. వేసవి కాలం ఉన్నందున కల్లుకు గిరాకీ బాగానే ఉంటుంది. నిత్యం రెండు నుంచి మూడు సార్లు తాటి చెట్టు ఎక్కి కల్లును తీస్తుంటాం.

**-వేసవిలో అధికంగా వస్తుంటారు.. బెజవాడ,కర్ణా , మాడ్గులపల్లి మండలం**
వేసవిలో దూర ప్రాంతాల నుంచి కల్లు కోసం జనం వస్తుంటారు. తాటికల్లు, ముంజలతో రోజుకు రూ.వెయ్యి నుంచి రెండు వేల వరకు వస్తారు. వెంకటాపురం, మారుపాక, గోపాలపురం, దేవుని గోపాలపురం గ్రామాల్లో ఎప్పుడు జనాలు ఉంటారు.

## అట్టహాసంగా " శ్రీ మహేశ్వరీ పద్య కావ్యం" పుస్తక ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి)** మండలంలోని గోసుకొండ గ్రామంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో డాక్టర్. పాండాల మహేశ్వర్ తెలుగు భాష యశోభూషణం మరియు శ్రీ మహేశ్వరీ పద్య కావ్యం"ల పుస్తక ఆవిష్కరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి పెసరు లింగారెడ్డి యాదాద్రి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ జాతీయసాహిత్య పరిషథ్ కన్వీనర్ డాక్టర్ తూర్పుమల్లారెడ్డి పాల్గొని తెలుగు భాషా అభివృద్ధికి మహేశ్వర చేస్తున్న కృషిని పలువురు వక్తలు కొనియాడారు. అలాగే ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవక్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం**
**నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు**
**రక్తదాన శిబిరానికి హాజరైన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 23, (ప్రజాజ్యోతి) :** భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని నేతాజీ యువజన సమాఖ్య సభ్యులు రుద్ర రాములు, దేశిడి నరేందర్ రెడ్డిలు అన్నారు. మస్తాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యోజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలోని పలువురు యువకులు ఈ సందర్భంగా రక్తదాన శిబిరం లో పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో




యువజన సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో భగత్ సింగ్ ఆశయాలను పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. నేతాజీ విలువైన సమాఖ్య ఆధ్వర్యంలో గతంలో అనేక గ్రామాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. లేక గొప్ప సామాజిక కార్యక్రమాల నిర్వహించినట్లు వివరించారు. సాయంత్రం మండల కేంద్రంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యోజన సమాఖ్య కన్వీనర్ కందుల కార్తీక్ గౌడ్ కోకన్వీనర్లు గంగాపురం సాయిగౌడ్, మోగదాల ప్రదీప్ గౌడ్, చిలువేరు కుమారస్వామి చిలువేరు మల్లికార్జున్ సభ్యులు చిలువేరు సురేష్ చిలువేరు సంజీవ నరేందర్ శేఖర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు కే శ్రీనివాస్, బచ్చునగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి, కొండేటి నరసింహా, కలకొండ సంజీవ, కొండూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

**- జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లకు అదనంగా కేటాయించాలి**

**- జర్నలిస్టులు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి**

**- టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**



**మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ):** ఉద్యోగులకు మాదిరిగా జర్నలిస్టులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు అధికమయ్యా యని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూన్న జర్నలిస్టులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ల గడువు తీరిపోయినప్పటికీ ఇప్పటికే మూడు పర్యాయా లు వాయిదా వేస్తూ గడువు పెంచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వెంటనే అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నాం౦. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఢిల్లీ మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పదివేల కు తగ్గకుండా జర్నలిస్టుల చివరి మజిలీ సాఫీగా సాగేందుకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మహిళా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం మీడియా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి రాత్రివేళ ఇంటికి క్షేమంగా చేరుకునేందుకు ప్రైవేట్ రవాణా సౌకర్యం కల్పించా లన్నారు. గత ప్రభుత్వం ప్రెస్ అకాడమీకి 100 కోట్లు కేటాయిస్తానని చెప్పినప్పటికీ అందులో సగం కూడా కేటాయించలేదని, ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లు జమ చేయాల న్నారు. జర్నలిస్టులకు సాంకేతిక శిక్షణా తరగతులు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులు కూడా పత్రికా విలువలను పెంచేందుకు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండ మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోజ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెపురి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అయూబ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, కందుల రాంప్రసాద్, పాలకూరి నాగరాజు, నాగేందర్, ఉప్పతల మహేష్, సురేష్ పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక సాహాయం అందజేసిన మిత్రులు



**చౌటుప్పల్ మార్చి 23 ( ప్రజా జ్యోతి ) :** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్నేహితుడికి తోటి మిత్రులు అండగా నిలిచారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన గోషిక గణేష్ కుమార్ కొన్ని నెలల అనారోగ్యంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న స్నేహితులు గోషిక గణేష్ కుమార్ ను ఆదివారం పరామర్శించారు.రూ.1లక్ష 10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వరగంటి శ్రీనివాస్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, దేప రాజు, గోశిక భాస్కర్, బడుగు రవికుమార్, కోణం శ్రీనివాస్, గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, గంజి కృష్ణ, కంచర్ల వెంకటరెడ్డి ,కంచరకుంట్ల ఉదయ భాస్కర్ రెడ్డి , తడకమళ్ళ శివకుమార్, గోశిక బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 96వ వర్ధంతి



**మునగాల మార్చి 23 ప్రజా జ్యోతి):-** బ్రిటిష్ సామ్రాజ్యవాద దాస్య సుఖాలాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తన ప్రాణాలను తున ప్రాణంగా అర్పించిన మహా మహా నాయకుడు భగత్ సింగ్ అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.ఆదివారం భగత్ సింగ్ 96వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సుందరయ్య స్మారక భవనం నందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్య పాలకుల నుండి విముక్తి చేయడానికి 23 ఏళ్ల చిరు ప్రాయం లోనే భగత్ సింగ్ ఉరికంబానికి చిరునవ్వుతో ప్రాణాలర్పించారు, స్వాతంత్ర పోరాట ఉద్యమంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు మిల్టెంటుగా ఉద్యమిస్తున్న తరుణంలో లాహోర్ జైల్లో ఉరి తీశారు అని అన్నారు. భగత్ సింగ్ హేతువాద వ్యక్తి, మానవ పరినామం సమాజ పరిణామం శాస్త్రీయంగా విశ్లేషిం చేవాడని మూఢచారులను తీవ్రంగా వ్యతిరేకించేవాడని అన్నారు. ఈనాటి యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శాలను పాటించి నప్పుడే మనము ఆయనకు అసలైన నివాళులు అర్పించినవాళ్ళం అవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య దేశీ రెడ్డి స్టాలిన్ రెడ్డి, నందిగామ సైదులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, సరికొండ నాగరాజు, అనంత్ కోటీ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసిన మాల మహానాడు నాయకులు



**వలిగొండ మార్చి 23(ప్రజాజ్యోతి న్యూస్):** ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాళమహా నాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మాని%శీ%చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- రూ.6 లక్షల 50 వేల తో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



**చౌటుప్పల్, మార్చి 23 ( ప్రజా జ్యోతి )** ధర్మాజీగూడెంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని ధర్మాజీగూడెం మాజీ ఉప సర్పంచ్ బత్తుల శ్రీహరి అన్నారు.ఆదివారం ధర్మజీ గూడెంలో రూ.6 లక్షల 50 వేల నిధులతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో గ్రామంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నూతన బోరుబావి, 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధర్మోజి గూడెం గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ ఉపసర్పంచ్లు కొంతం బుచ్చిరెడ్డి, కొంతం రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, మాజీ వార్డు సభ్యురాలు ఊదరి జయమ్మ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, గ్రామ కోశాధికారి బద్రి పోచయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ బాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊదరి పెంటయ్య, ఊదరి ఇస్తారి, బద్రి రామలింగం, ఊదరి లింగయ్య, చెన్నోజు విజయాచారి, ఊదరి నరసింహ, దాసరి శ్రీకాంత్, ఊదరి కృష్ణమూర్తి, దాసరి శివ, ఊదరి వేణు, దాసరి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డుకు శంకుస్థాపన.

**గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం**

**-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల మార్చి 23 ప్రజా జ్యోతి):-**మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోదాడ శాసన సభ్యురాలు సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసినట్లు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కెలపాటి సాయి, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు నర్రా శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రణబోతు సుమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోళ్ల వెంకట్రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి, బోళ్ల ఆది రెడ్డి, నర్రా శ్రీనివాసరెడ్డి, నర్రా సుధాకర్ రెడ్డి, సిరికొండ నాగరాజు, రాంపొంగు సైదులు, కొచ్చర్ల రమేష్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నాగారం మార్చి 23 ప్రజా జ్యోతి.**నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రిపల్లి శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యం తో మరణించగా ఆదివారం పదవ తరగతి 2003 బ్యాచ్ చెందిన మిత్రులు ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 31000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.పరామర్శించిన వారిలో సురేష్ ,చంద్రకాంత్, చందర్ రామకృష్ణ, అంజయ్య, లింగయ్య శ్రీను, రవి, లింగమల్లు, మల్లయ్య, నరేష్, బాలరాజు, ఖాజమ్మ, సునీత, రాములు ,వీరయ్య సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మతాలకతీతంగా ఇఫ్తార్ విందు.



**మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రంలో రంజాన్ పవిత్ర మాసంలో భాగంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు మునగాల మండల కేంద్రానికి చెందిన నల్లపాటి నాగరాజు తెలిపారు. ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో మతాలకతీతంగా, హిందూ ముస్లిం భాయి భాయి అనే విధంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం.

**-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు.**

**-డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టిపు చిన్న సైదులు**




**మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి):-**మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో డివైఎఫ్ఐ మరియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో దేశ స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్య్రకమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, గ్రామ కార్యదర్శి మామిడి గురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కామల్ల ప్రసాద్, యూత్ సభ్యులు వట్టెపు నరేష్, పిల్లి పృధ్వి, విజయ్, మను పాల్గొన్నారు.

# నేడే వికలాంగులకు ఇంటర్వ్యూలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం రోజున వికలాంగులకు ఆర్థిక సహాయం పథకం కింద లబ్ధి దారుల ఎంపిక కోసం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది. ఆన్లైన్ లో ఇంతక్రితం దరఖాస్తు చేసుకున్న 24 మంది హాజరు కానున్నారు. వీరిలో ఒక యూనిట్ కోసం ఒకరిని ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ ఆర్.భాస్కర్ సీడీపీవో,సూపర్ వైజర్ లు పాల్గొంటారు.

# సంకెళ్ళ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో గల సంకెళ్ళ మైసమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం రోజున అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ అమ్మవారి ఆశీసులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ బిఆరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి కృష్ణ నోముల మాధవరెడ్డి చింతల రామకృష్ణ మాజీ ఎంపీటీసీలు సర్పంచులు దేవస్థానం పాలకవర్గం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె మార్తాన్ రన్

**- వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి**






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23(ప్రజాజ్యోతి):**క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ వ్యాధి పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి అన్నారు.జిల్లా కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం టీబీ వ్యాధి ని అరికడదాం దేశాన్ని కాపాడుదాం అనే నినాదంతో వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎంజీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు 2కె మార్తాన్ రన్ వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యులోసిస్ బ్యాక్టీరియా వలన వ్యాధి సంక్రమిస్తుందని దీనివల్ల 5 లక్షల మంది ఇన్ఫెక్షన్స్ సోకి సంవత్సరానికి లక్ష మంది దేశవ్యాప్తంగా మరణిస్తున్నారని తెలిపారు.రెండు వారాలకు తగ్గకుండా దగ్గు,ఆయాసం,ఆకలి లేకపోవడం,బరువు తగ్గడం,తరచుగా జ్వరం రావడం,తగ్గినప్పుడు రక్తం కారటం,వలన ఈ వ్యాధి లక్షణాలు ఉండటం వలన క్షయ వ్యాధిగా నిర్ధారించవచ్చు అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఐదు కోట్లు క్షయ వ్యాధికి సంబంధించి బడ్జెట్లో కేటాయిస్తుందని, పోషకార లోపం బారిన పడి క్షయ వ్యాధికి గురైన వారికి బ్యాంక్ ఖాతాలో 500 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.పురాతన కాలంలో ఈ వ్యాధి సంక్రమించేదని కానీ ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రాకెట్లు,ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం పెరిగిన ఈ కాలంలో ప్రస్తుతం క్షయ వ్యాప్తి చెందటం బాధాకరమని అన్నారు.దేశంలో నిమిషానికి ఒకరు క్షయ వ్యాధి బారిన పడి చనిపోతున్నారని దీని నిర్ములకు ప్రభుత్వాలు కూడా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని క్షయ వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో సి పి ఆర్ పై,గర్భాశయ క్యాన్సర్ పై,మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు.క్షయ వ్యాధిపై వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన ఇంగ్లీష్ మీడియం పోటీల్లో ప్రధమ బహుమతి ఏనుభాముల జడ్.పి.హెచ్.ఎస్ 3,000 రూపాయలు, ద్వితీయ బహుమతి అక్షర కాన్సెప్ట్ స్కూల్ 2000రూపాయలు,తృతీయ బహుమతి రామన్ కాన్సెప్ట్ స్కూల్,మాంటిస్సోరి స్కూల్ బహుమతులు 1,000,రూపాయలు,తెలుగు మీడియంలో ఎం ఏ ఎం జడ్పీహెచ్ఎస్ ప్రథమ బహుమతి,సూర్యాపేట జడ్పిహెచ్ఎస్ ద్వితీయ బహుమతి,సిద్ధార్థ హై స్కూల్ తృతీయ బహుమతులను.20 మంది విద్యార్థిని,విద్యార్థులకు కన్సోలేషన్,సీల్డ్ మెమొంటో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు భయ్య నారాయణ యాదవ్,భయ్యా దయాకర్ యాదవ్,మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ లు సురేష్ సారగండ్ల శ్రీనివాస్,పర్యావరణ ఇంజనీర్ శివ ప్రసాద్,సురేష్,యోగ గురువు నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, వెన్నెల ఆస్పత్రి సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ఆస్తిపన్ను కీలకం



**- నిధులు వెనక్కి పోతాయి... దయచేసి అర్థం చేసుకోండి**

**- గడువులోగా పన్ను చెల్లించి మెరుగైన సౌకర్యాలు పొందండి**

**- నూరు శాతం వసూళ్ల కోసం సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి**

**- మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ,మార్చి 23, ( ప్రజాజ్యోతి ):-** పట్టణ అభివృద్ధికి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధుల కేటాయింపుకు ఆస్తిపన్ను వసూలే కీలకమని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్. ఆదివారం స్థానిక కార్యాలయంలోమాట్లాడుతూ మునిసిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయవనరు, రోడ్డు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, ప్రజా భద్రత వంటి ముఖ్య మైన సేవలకు నిధులు సమకూరుస్తుందని, మిర్యాలగూడ పట్టణం అభివృద్ధికితోడ్పడుతుందని అన్నారు. చెల్లింపులో జాప్యం నగర అభివృద్ధిని ప్రభావితం చేస్తుందన్నారు. మిర్యాలగూడమున్సిపాలిటీ, పట్టణ పరిధిలోనిఇంకా ఆస్తి పన్ను చెల్లించని యజమానులందరు అతి త్వరితంగా నిర్ణీత గడువులోపు ఇంటి, ఆస్తి పన్నునుచెల్లించవలసిందిగా కోరారు.ఆలస్యంగా చెల్లింపులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరి మానాలు, చట్టపర చర్య లు మరియు ఆస్తి జప్తుకు దారితీయవచ్చునన్నారు. చెల్లించడంలో విఫలమైతే భారీ జరిమానాలు చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. చాలా కాలంగా పన్ను చెల్లించాల్సిన మొండి బకాయి దారులు ఆస్తులు జప్తును ఎదుర్కోవలసి రావచ్చు అన్నారు. ప్రజల సౌకర్యం కోసంఅనేక పద్ధతుల ద్వారా చెల్లింపు మార్గాలు ఉన్నాయన్నారు.వివరాల కోసం మున్సిపల్ కార్యాల యాన్ని లేదా సంబంధిత వార్డ్ ఆఫీసర్ ను సంప్రదిం చి పిఒఎస్ మిషన్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించుకోవ చ్చని ఆయన అన్నారు.అధికారిక వెబ్సైట్ కి లాగిన్ అయి ఇంటి నెంబర్ ద్వారా ఆస్తి పన్ను ను చెల్లించుకోవచ్చన్నారు. దగ్గరలోనిమీ-సేవ కేంద్రంనుసంప్రందించాలన్నారు.అనవసర ఇబ్బం దులను నివారించిబకాయిలను వెంటనే చెల్లించా లన్నారు.

**నూరు శాతం వసూళ్ల కోసం వేగం పెంచండి :-**

ఆస్తిపన్ను వసూళ్లపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణంలో నూరు శాతం ఆస్తిపన్ను వసూళ్ళ కోసం సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా అనుకున్న లక్ష్యం సాధిస్తేనే కేంద్రం నుండి వచ్చే 15 ఫైనాన్స్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా వచ్చే నిధులు సకాలంలో అందుతాయని తద్వారా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. వార్డు అధికారులు, సిబ్బంది నిర్విరామంగా కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఆయన వెంట మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డి ఇ వెంకన్న ఉన్నారు.

# ముస్లిం మైనార్టీల వెంటే కాంగ్రెస్ ప్రభుత్వం

- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి శాయశక్తుల కృషి చేస్తా
- ఉత్తం ఆప్ కా భాయ్ హై
- హుజూర్నగర్ లో షాదీ ఖానా, కోదాడలో ఈద్గా అభివృద్ధికి కృషి చేసా
- ఎమ్మెల్యేగా ,ఎంపీగా, మంత్రిగా గత 20 ఏళ్లుగా మీతోడుగా ఉన్నా.. మీ తోనే ఉంటా
- ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్
- కేంద్రం లో బీజేపీ ప్రభుత్వము వక్ఫ్ బోర్డు యమన్ మెంట్ యాక్ట్ తేవాలని చూస్తుంది
- కర్ణాటక ప్రభుత్వం మాదిరిగా తెలంగాణలో ఈ యాక్ట్ కు వ్యతిరేకంగా ముస్లింల పక్షాన కృషి చేస్తా... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**కోదాడ టౌన్, మార్చి 23 (ప్రజా జ్యోతి):** ముస్లిం మైనార్టీల వెంట కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ చైర్మన్ ఎండి జబ్బర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటులో వక్ఫ్ బోర్డు యమన్ మెంట్ యాక్ట్ తేవాలని ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపీలంతా ఈ యాక్ట్ కు వ్యతిరేకంగా పోరాడుతున్నారన్నారు. కర్ణాటక ప్రభుత్వంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రం సహితం ముస్లిం మైనార్టీలకు రక్షణగా ఈ యాక్ట్ అమలు కాకుండా ముఖ్యమంత్రి సంవత్సరం మంత్రులతో చర్చించి కృషి చేస్తానన్నారు గత రెండు దశాబ్దాలుగా కోదాడ హుజూర్నగర్ ముస్లిం మైనార్టీలతో ఎంతో ఆత్మీయత తనకు ఉందన్నారు ఉత్తంకుమార్ ఆప్కా భాయ్ అంటూ ఉర్దూలో ప్రసంగించి ఆకట్టుకున్నారు హుజూర్నగర్ లో షాదీ ఖానా కోదాడలో ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాను అన్నారు ముస్లిం సోదరులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా గెలిచినా ఓడినా కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల ప్రజలే తన కుటుంబంగా భావిస్తున్నానన్నారు. ముస్లిం సోదరులకు ప్రతి ఏడాది జబ్బర్ భాయ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కోదాడ మైనారిటీ సోదరులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచులు ఎర్నేని బాబు పారా సీతయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ టీపీసీసీ ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు , మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్ బాజాన్, బాగ్దాద్, ఎజాజుద్దీన్, మునావర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పలు హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## ముస్లింల రక్షణ, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నాం

### -మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తుంది

### -రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ మార్చి 23 (ప్రజా జ్యోతి)** ముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్నగర్ ఉస్మానియా మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడే హుజూర్నగర్ నందు షాదిఖానా నిర్మించానని,ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుజూర్నగర్ నియోజకవర్గం లో మేళ్లచెర్వు, రామాపురం, పెద్దవీడు, రఘునాథపాలెం, నేరేడుచర్ల అలాగే కోదాడ పట్టణం లో షాదిఖానా లు మంజూ రు చేశామని తెలిపారు.మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థన లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు.తదుపరి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ లోని జబ్బార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మిత్రులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేయటం చాలా ఆనందంగా ఉందని,ఎన్నో ఏళ్లుగా నా గెలుపు లో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారుహుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఉపవాసం ఉంటున్న ముస్లిం మిత్రులందరికీ ముందుగా పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు.వక్ఫ్ బోర్డు బిల్లు త్వరలో పార్లమెంట్లో ప్రవేశపెడతాం. నా ప్రియమిత్రుడు కోదాడ జబ్బార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ లు నాగార్జునరెడ్డి, వాజీద్,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన నెమలి మాంసం విక్రయం...?

## అది నెమలా..? కాదా..? తేల్చే పనిలో అధికారులు



**మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామం ఎరుకలవాడలో ఆదివారం నెమలి మాంసం విక్రయిస్తు న్నారంటూ కలకలం చెలరేగింది. వాడ లోని నరసింహ అనే వ్యక్తి నెమలి మాంసం విక్రయిస్తున్నాడంటూ అదే వాడకు చెందిన గుర్తుతెలియని వ్యక్తి ఓ పోలీస్ ఉన్నతాధికారికి సమాచారం అందచడంతో ఆయన ఆదేశాలతో వేములపల్లి పోలీసులు అక్కడికి చేరుకుని వన్యప్రాణి మృత కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఆటవిశాఖ అధికారులు కూడా అక్కడికి చేరుకున్నట్లు సమాచారం. కాగా అది నెమలి కాదు నీటి కోడి అంటూ సదరు విక్రయిదారుడుభుకాయించటంతో అది జాతీయ పక్షి నెమలా? నీటికోడా? తేల్చేందుకు అధికారులు కళేబరాన్ని పరీక్షల కోసం పంపించినట్లుసమాచారం ఈ సంఘటనకు సంబంధించి నిందితున్ని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కాగా ఈ విషయంపై వివరాల కోసం ప్రయత్నించగా అటవీశాఖ అధికారులు కానీ పోలీసులు కానీ అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. విషయం సోషల్ మీడియాలో హల్చల్ కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.






## పిడుగుపాటుకు పశువులు అక్కడికక్కడే మృత్యువాత..



**దేవరకొండ, మార్చి 23, (ప్రజా జ్యోతి)** మండలంలోని కాచారం గ్రామపంచాయతీలో నిరుపేద రైతు అబ్బనోని నాగయ్య కు చెందిన రెండు పాడి ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి. శనివారం సాయంత్రం 8 గంటల సమయంలో అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు, ఉరుము మెరుపులతో కూడిన స్వల్ప వర్షంతో పాటు పిడుగు పడింది. చెట్టుకు కట్టేసి ఉన్న రెండు ఆవులు పిడుగుపాటుకు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. రెండు పశువులు (ఆవులు) పిడుగుపాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆవుల విలువ దాదాపుగా 1 లక్ష 20 వేల రూపాయలు ఉంటుందని, రైతు అబ్బనోని నాగయ్య కు ఆవులే జీవనాధారం అని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గ్రామస్తులు, పరిసర భూముల రైతులు భారీ ఎత్తున సందర్శించి నిరుపేద రైతు అబ్బనోని నాగయ్యను ఓదార్చారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే ప్రమాదాలను ప్రభుత్వం గుర్తించి ఇలాంటి పేద రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించవలసిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందని గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. బాధితుడు నాగయ్య, అతని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ అప్పుచేసి ఆవులను కొంటె చివరికి దుఃఖమే మిగిలిందని, తమ జీవనాధారం లేక జీవించే పరిస్థితిని కోల్పోవడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.